
2

# దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు


ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 21 ఆగస్టు 2025 పేజీలు : 10


## వరద నష్టంపై పకడ్బందీగా

# సర్వే నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి)**

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన ప్రాం తాలలో సమగ్ర సర్వే పకడ్బం దీగా నిర్వహించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో వరద బీ భత్సానికి డ్యామేజ్, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మెడిక ల్ క్యాంప్, సానిటేశన్, తదితర వాటి పై సంబంధిత అధికారు లతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించా రు. గత కొద్ది రోజులుగా ఎడ ...మిగతా 2లో

## సోన్ గోదావరి పుష్కర ఘాటును పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో ఎస్పీ జానకి షర్మిల



**సోన్, ఆగష్టు 20(ప్రజా జ్యోతి )**

మండల కేంద్రంలోని సోన్ గోదావరి పుష్కర ఘాటును జిల్లా కలెక్టర్ అబిలాష అభినవ్ ఎస్పీ జానకి షర్మిల పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా గోదావరి వరద ప్రవాహం ఉద్‌ృతం వలన పంట పొలాలు నీట మునగడంతో నీట మునిగిన పంట నష్టాన్ని అంచనా వేసి బాధితులకు పూర్తి స్థాయి లో ప్రభుత్వం సహాయం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరియు వినాయక చవితి అనంతరం నిమజ్జనానికి పుష్కర ఘాటు వద్ద పూర్తి ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవాంచనియ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్పీరాజేష్ మీనా, ఆర్డిఓ రత్న కళ్యాణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షలో ఉన్న ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి. డా.సీతారాం


12

## వరద కారణంగా దెబ్బతిన్న

# రహదారుల పనులు త్వరగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారుల పనులు త్వరగా చేపట్టి పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం పరిధిలో గల బూరుగుపల్లి నుండి దాంపూర్ కు వెళ్లే దారిలో గర్రెపల్లి సమీపంలో దెబ్బతిన్న రహదారిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, ఉపతహసిల్దార్ అంజమ్మ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులను పరిశీలించి పనులు చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్ష పరిస్థితుల నేపథ్యంలో ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, ...మిగతా 2లో

## రైతులకు సరిపడా ఎరువులు అందుబాటు లో ఉంచాలి



### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 20, (ప్రజా జ్యోతి)**

వ్యాపారస్తులు రైతులకు సరి పడా ఎరువులు అందుబాటు లో ఉంచాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా ఆదేశించారు. ఆదిలా బాద్ ఇంద్రవెల్లి మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఫర్టీలైజర్ షాప్, గోదాము ను ఆకస్మికంగా సందర్శించి స్టా క్ వివరాలు, ఈ పాస్ యంత్రా ల పనితీరును సబ్ కలెక్టర్ యువరాజ్ తో కలసి పరిశీలిం చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువుల కొరత ఏ మాత్రం సృష్టించవద్దని, ఈ ఆపత్కాలం లో అందరూ రైతులకు అండ గా ఉండాలని సూచించారు.

# దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు

## గుంట భూమి కూడా వదల కుండా సర్వే చేయండి

## వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 20, (ప్రజా జ్యోతి)

ప్రకృతి కన్నెర్ర చేయడంతో ఎ న్నో ఆశలు పెట్టుకున్న రైతులు





పంటలు నీట ము నగడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితు ల్లో ఉన్నారని ఆదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల్ శంకర్ అన్నా రు. రైతులు అధైర్య పడవద్దని అన్ని విధాల ఆదుకునేలా ప్ర భుత్వం పై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు. అటు అధికా రులు సైతం గుంట భూమిని కూడా వదలకుండా నష్ట పో యిన ప్రతి భూమిలో సర్వేలు నిర్వహించి, త్వరితగతిన నివే దికలు సమర్పించాలని సూ చించారు. ఆదిలాబాద్ జిల్లా లో గత వారం రోజులుగా కు రుస్తున్న భారీ వర్షాలతో వరద లతో దెబ్బతిన్న ప్రాంతాల్లో గత మూడు రోజులుగా విస్తృతం గా ఎమ్మెల్యే పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగానే బుధవా రం జైనథ్ మండలంలోని పెం డల్వాడ, బాలాపూర్, సాంగ్వి, కౌఠ తదితర పెన్ గంగా నది పరివాహక గ్రామాల్లో వ్యవసా య శాఖ అధికారులు వెంట బె ట్టుకొని పర్యటించారు. ఈ సం దర్భంగా నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి, రైతు ల తో మాట్లాడి వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మా ట్లాడుతూ గత వారం రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలతో దాదాపు 20 నుండి 22 వేల ఎకరాల వరకు పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా ఉందన్నారు. ప్రస్తుతం రైతుకు భరోసా కల్పించాల్సిన అవస రం ఉందని, రైతులెవ్వరు అధై ర్యపడవద్దని తాను అండగా ఉంటానని భరోసా కల్పించా రు. రైతులు సాయ పెట్టుబడికి తెచ్చిన అప్పులు బ్యాంకు రు ణాలను ఏ విధంగా వెసులుబా టు చేయాల లేదా రీ షెడ్యూల్ చేయాలా అనే అంశాలపై ప్రభు త్వంతో చర్చిస్తామని పేర్కొన్నా రు. ఎమ్మెల్యే వెంట పలువురు వ్యవసాయ శాఖ అధికారులు బిజెపి నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరుణాకర్ రెడ్డి, అశోక రెడ్డి, విజయ్, ఉల్లాస్ రెడ్డి, నరేష్, రాందాస్, రమేష్, శ్రీకాంత్, రాకేష్, వైభవ్, సంతోష్, పోచి రాం తదితరులు ఉన్నారు.

# వరద కారణంగా దెబ్బతిన్న రహదారుల పనులు త్వరగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)


నది తీరాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, అత్యవసర సేవలకు నిమిత్తం 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ప్రజా రక్షణ దిశగా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను పరిశీలించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా స్థానిక ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు, ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు



వినియోగించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జూనియర్ కళాశాల వరకు నవీకరించిన నేపథ్యంలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరద నష్టంపై పకడ్బందీగా సర్వే నిర్వహించాలి



(మొదటి పేజీ తరువాయి)

తెరిపిలే కుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లా లో పలు ప్రాంతాల్లో వరదలు ఏర్పడి నష్టాలు సంభవించా యి. ఈ నేపథ్యంలో వరద న ష్టాల సర్వే అంచనాలపై సమ గ్ర అవగాహన కోసం జిల్లా కలె క్టర్ రాజర్షి షా బుధవారం క్యాం ప్ కార్యాలయం నుండి టెలి కా న్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టె లికాన్ఫరెన్స్‌లో ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్, అదనపు కలెక్టర్, ఆర్డీ ఓ, సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కలెక్టర్ రా జర్షి షా మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ స ర్వే నిర్వహించి అంచనాలు తయారు చేయాలనీ, పునరు ద్ధరణ చర్యలు, అవసరమైన సహాయం అందించడం పై స్పష్టమైన మార్గదర్శకాలు జా రీచేశారు. అలాగే, సౌర విద్యు త్ సంస్థాపన కోసం జిల్లాలోని ప్రభుత్వ భవనాల సర్వేపై కూ డా సమీక్ష నిర్వహించి, అను సరించాల్సిన పద్ధతుల గురిం చి సూచనలు ఇచ్చారు. అధి కారులు ప్రజలకు తక్షణ సహా యం అందించేందుకు చురుగ్గా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆ దేశించారు. అన్ని శాఖలు పర స్పర సమన్వయంతో పనిచేసి జిల్లాలో వర్షానికి దెబ్బతిన్న పంటలను, రోడ్లు, తదితర వాటి అంచనాలను వేగవం తంగా పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని సూచించా రు. సంబంధిత అధికారులు సర్వే నిర్వహించే టప్పుడు ప్ర త్యామ్నాయ ఏర్పాట్లతో పాటు శాశ్వత పరిష్కారానికి మండ ల, జీపీలవారిగా సర్వేచేసి ని వేదికలు సమర్పించాలని, వి ద్యుత్, ఇళ్లలోకి నీరు చేరడం ప్రతీసారి వర్శాలుపడినప్పుడు ఇదే పరిస్థితి నెలకొంటుందని, దీనికి శాశ్వత పరిష్కారానికి చ ర్యలు చేపట్టాలని అధికారుల కు సూచించారు. మున్సిపల్, ఇరిగేషన్, తదితర సంబంధిత సిబ్బంది నిర్వహించిన సర్వే అ నంతరం సూపర్ చెక్ చేయాల నీ అధికారులను ఆదేశించారు.

## తోటి డ్రైవర్ కుటుంబానికి అండగా నిలిచిన ఆటో యూనియన్

కాగజ్‌నగర్ రూరల్ : (ప్రజాజ్యోతి) ఆగస్టు 20

కాగజ్‌నగర్ పట్టణంలోని ఆటో డ్రైవర్లు తమ సహచరుడు క్రీ.శే. కొండు పెంటు గారి సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొని, ఆయన కుటుంబానికి ఆటో యూనియన్ తరపున రూ.2,000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ అనగానే కేవలం వృత్తి కాదు, ఇది ఒక కుటుంబం. మనలో ఎవరికైనా కష్టాలు వస్తే, యూనియన్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది. ఇకపై ప్రతి ఒక్క డ్రైవర్ సమస్యలో ఉన్నా, యూనియన్ తక్షణమే ముందుకొచ్చి సాయం చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన డ్రైవర్లు అందరూ, సహచరుల పట్ల చూపుతున్న ఐక్యత, పరస్పర సహకారం ఆటో వృత్తికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆర్థిక సాయం అందించడం మాత్రమే కాక, భవిష్యత్తులోనూ కుటుంబానికి అవసరమైనప్పుడు యూనియన్ తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు.



# రాజీవ్ గాంధీ సేవలు మరువ లేనివి

**అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి**

**జయంతి వేడుకల్లో నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు**

**రాజీవ్ సేవలను స్మరించుకున్న నేతలు**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 20, (ప్రజా జ్యోతి)**



దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ సేవలు ఎన్నటికీ మరువలేనివని యువజన కాం గ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపా ధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి అ న్నారు. బుధవారం కంది శ్రీని వాస్ రెడ్డి క్యాంపు కార్యాల యంలోనీ ప్రజా సేవ భవన్ లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలను మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబరావ్ పాటిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేసి రా జీవ్ గాంధీ అమరహై అంటూ నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రిగా ఉన్న కాలం లో భారత రత్న స్వర్గీయ రాజీ వ్ గాంధీ ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టి దేశాన్ని ప్రగతి పథం లో పయనింప చేసారని అన్నా రు.దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ రంగాలను ప్రవేశపెట్టి సాంకేతిక, సమాచా ర విప్లవ పితామహుడిగా పేరు గడించాం ని,ఆయన సేవలను కొనియాడారు .మహిళలకు 33% రిజర్వేషన్లు,యువతకు 18 యేళ్లకు ఓటు హక్కు క ల్పించిన మహానుభావుడు స్వ ర్గీయ రాజీవ్ గాంధీ యే నని కొ నియాడారు. వారి ఆశయాలక నుగుణంగా ప్రతీ కాంగ్రెస్ కార్య కర్త నడుచుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీ నియర్ నాయకులు గిమ్మ సం తోష్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్ట ణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, జాఫర్ అహ్మద్,మోతీరాం,శ్రీ లేఖ తదితరులు ఉన్నారు.

## ఖానాపూర్ వాసి కీర్తిమహేందర్ కు డాక్టరేట్




**ఖానాపూర్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ వీధికి చెందిన చెందిన కీర్తి మహేందర్ కు ఉస్మానియా యూనివర్సిటీ చె డాక్టరేట్ లభించింది పొలిటికల్ సైన్స్ విభాగంలో "పొలిటికల్ మొబిలైజేషన్ అండ్ లీడర్ షిప్ ఆఫ్ ఓబీసి ఇన్ తెలంగాణ " అనే అంశంపై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం మంగళవారం విశ్వవిద్యాలయం ఠాగూర్ అడిటోరియంలో జరిగిన 84 వ స్నాతకోత్సవంలో చాన్సలర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ప్రత్యేక అతిథి,ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్ , ఓయూ వైస్ ఛాన్సలర్ కుమార్ మొగుళం చేతుల మీదుగా పీ హెచ్ డి డిగ్రీ ని అందుకున్నారు. పిహెచ్డి డాక్టరేట్ సాధించిన కీర్తి మహేందర్ ను పట్టణవాసులతోపాటు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు,

## వికలాంగుల పెన్షన్లు రెట్టింపు చేయాలి

**22న మందకృష్ణ మాదిగ రాక**

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ సాగర్ మాదిగ**

**ఖానాపూర్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

ఖానాపూర్ మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం ఆవరణలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు రహీం ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కో ఇంచార్జ్ రేణిగుంట సాగర్ పాల్గొన్నారు సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఇస్తున్న వికలాంగుల పెన్షన్లను 4వేలు ఇచ్చే దాన్ని 6వెల వరకు కండరాల వ్యాధి తో బాధపడుతున్న వారికి 15వెల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఖానాపూర్ లో 22న జరగనున్న నియోజకవర్గ స్థాయి ఆసరా పెన్షన్ దారుల సింహ గర్జన సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు వికలాంగుల సంక్షేమ ప్రదాత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు సమావేశాన్ని వికలాంగులు భారీ సంఖ్యలో పాల్గొని



విజయవంతం చేయాలని రహీం కోరారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ నిర్మల్ జిల్లా కో ఇన్చార్జ్ రేణిగుంట సాగర్ మాదిగ ఎంఎస్పి జిల్లా కోఆర్డినేటర్ శనిగరపు రవి ఎమ్మార్పీఎస్ నిర్మల్ మండల్ ఇన్చార్జి లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు కత్తెరపాక శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రపతి విందులో పాల్గొన్న తొడసం కైలాస్ కు ఇంద్రవెల్లిలో ఘణసన్మానం

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 20, (ప్రజా జ్యోతి)**

బుధవారం ఇంద్రవెల్లి మండల్ లెవల్ లో జరిగిన ఉల్లాస్ రెం డు రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా మొదటి రోజు ని ర్వహించిన కార్యక్రమంలో ఇటీ వల 79 వ స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా రాష్ట్రపతి ఇ చ్చే విందులో పాల్గొని వచ్చిన తొడసం కైలాస్ ను మండల వి ద్యాధికారి మాను కుమార్, కాంప్లెక్స్ ఎచ్ ఎం రామ్మోహన్ రావు వివిధ పాఠశాలల నుండి వచ్చిన



ఉపాధ్యాయులు కైలా స్ ను ఘణంగా సన్మానించా రు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాను కుమార్ మాట్లాడుతూ చదువుతోనే అ భివృద్ధి జరుగుతుందని తెలి పారు. తొడసం కైలాస్ మాట్లా డుతూ ఉపాధ్యాయుడు నిరం తర విద్యార్థి ప్రతి రోజు నూత న విషయాలు నేర్చుకోవాలని, మారుతున్న పరిస్థితులకు అ నుగుణంగా టెక్నాలజీ నేర్చు కుంటూ బోధనలో టెక్నాలజీ ఉపయోగించి విద్యార్థులకు మంచి విద్య అందించాలన్నా రు. అదే విధంగా నూతన టె క్నాలజీ వినియోగిస్తూ తమ మాతృ భాషను మరింత అభి వృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వి ద్యాధికారి మాను కుమార్, కాంలెక్స్ ఎచ్ ఎం రామ్మోహన్ రావు, ఉపాధ్యాయులు సుధా కర్, గోవింద్, కిరణ్, సుభాష్, జీవన్,సురేష్,రవీందర్,గణేష్,బిక్కు తదితరులు పాల్గొన్నా రు.

## అనుమతి లేనిదే వినాయక మండపాలు ఏర్పాటు చేయరాదు

**ఖానాపూర్ సీఐ సిహెచ్ అజయ్ కుమార్**

**ఎస్సై రాహుల్ గైక్వాడ్**




ఖానాపూర్ ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) ఖానాపూర్ సర్కిల్ తో పాటు పట్టణంలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ రాహుల్ గైక్వాడ్ లు ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 27న జరగనున్న వినాయక చవితి సందర్భంగా ఆయా మండపాల నిర్వహకులు ఆన్లైన్ అనుమతులు పొందాలని కోరారు మండపాల్లో విద్యుత్తు ఏర్పాట్లు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టంగా చేసుకోవాలన్నారు మండపాల బాద్యుల పేర్లను మండపం ముందు బ్యానర్లో సూచించాలన్నారు సౌండ్ బాక్స్ భక్తి గేయాలు తప్ప ఇతరత్రా డీజే పాటల్ని పెట్టరాదని ఇతర సామాజిక వర్గాలకు మతాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరిగేందుకు కమిటీలు సహకరించాలని పోలీసులు కోరారు

## డాక్టరేట్ పట్టా అందుకున్న నేర డి గొండ యువకుడు

**ప్రధానం చేసిన ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 20, (ప్రజా జ్యోతి)**

ఉస్మానియా యూనివర్సిటీ హై దరాబాద్ లో జరిగిన 84వ స్నాతకోత్సవం లో ఇస్రో చైర్మన్ డా నారాయణ్ చేతుల మీదు గా డాక్టరేట్ పట్టా ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల గు త్పలా గ్రామ యువకుడు కొండా గోవర్ధన్ అందుకున్నా రు. ఉస్మానియా లో పొలిటిక ల్ సైన్స్ డిపార్ట్మెంట్ లో "పొలి టికల్ పార్టిసిపేషన్ అండ్ పొ లిటికల్ అవర్నెన్స్ ఆఫ్ గ్రాస్ రూట్ లెవెల్ లీడర్షిప్ ఇన్ ఆది లాబాద్ డిస్ట్రిక్ట్" అనే అంశం పై ప్రొఫెసర్ నాయుడు అశోక్ గైడ్ షిప్ లో చేసిన పరిశోధనకు గాను బుధవారం అవార్డు అం దజేశారు. ఈ కార్యక్రమం లో ఉస్మానియా యూనివర్సిటీ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్, వైస్ ఛాన్సలర్ ప్రొ కుమార్, ఆర్ట్స్ కాలేజీ




ప్రిన్సిపాల్ ప్రొ ఖాసీం సార్, పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొ కృష్ణ కు మార్, ప్రొ శ్రీలత, ప్రొ చల్లమల వెంకటేశ్వర్లు, మాజీ యూజీసీ డీన్ ప్రొ గడ్డం మల్లేశం పాల్గొ న్నారు. ఇంత గోప్ప చదువు కునే అవకాశం ఇచ్చిన మా అమ్మ నాన్నకు, కుటుంబ స భ్యులకు, కాలేజీ ప్రిన్సిపాల్, తోటి అధ్యాపకులు, మిత్రులు చంద్ర శేకర్, మెరుగు సాయికు మార్, జాడి తిరుపతి, గుత్ప లా గ్రామస్తులు, వెన్నంటి ప్రో త్సాహించిన స్నేహితులు అం దరికి కృతతో ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలి యజేశారు.

# బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఘనంగా మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ జయం తి వేడుకలు

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి)



భారతదేశ సాంకేతిక పరిజ్ఞా నానికి నాంది పలికి, అణగారి న వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడు స్వ ర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో ఘనం గా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి రాజీవ్ గాంధీ చి త్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయ న దేశానికి చేసిన సేవలను గు ర్తుచేసుకుని నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశా నికి అతి పిన్న వయసులో ప్ర ధానమంత్రిగా సేవలందించిన ఆధునిక నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. సాంకేతిక టెక్నాలజీ విప్లవం ద్వారా భార త దేశాన్ని ఐటీ, టెలికాం అంత రిక్ష పరిశోధన రంగాలలో ప్రపం చంలో నేడు భారత దేశాన్ని అ గ్ర గామిగా నిలిచేందుకు కృషి చేసిన మాజీ ప్రధాని, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు మరువ లేనివని అన్నా రు. ఆయన పాలనలో పేదరిక నిర్మూలనకు ఎన్నో ప్రజా సంక్షే మ కార్యక్రమాలు తీసుకువ చ్చారని అన్నారు. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడు, యువతకు స్ఫూర్తి ప్రధాత రా జీవ్ గాంధీ అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో యువత పయనించి ముందు కు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మావల మండ ల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధ ర్మపురి చంద్రశేఖర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, ఎన్ ఎస్ యు ఐ మండల అ ధ్యక్షులు మర్సుకోలా గౌతమ్, ఎక్స్ కౌన్సిలర్ ముర్తూజా, మా జీ టౌన్ అధ్యక్షులు వసీం, సీని యర్ నాయకులు ఎస్ అలీమ్, కొరటి ప్రభాకర్, ఎండీ ఆఫ్సర్, ముత్యాల మహేందర్, ప్రజ్ఞ షి ల్, షేక్ రహీమ్, ఆఫ్సర్ ఖాన్, మన్సూర్ రెండ్ల రాజన్న, దినేష్ అక్షయ్ తదితరులు పాల్గొన్నా రు.

# పిప్పల్ కోటి భూనిర్వాసితుల కు తక్షణం నష్టపరిహారం చె ల్లించాలి

## రిజర్వాయర్ లో కోల్పోయిన భూములను పరిశీలించిన సిపి ఎం జిల్లా బృందం



ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి)

పిప్పల్ కోటి రిజర్వాయర్ భూ నిర్వాసితులకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు డిమాం డ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లా పిప్పల్ కోటి రిజర్వాయర్ పే రు తోగతంలో 1200 ఎకరాల భూమిని సేకరించి కేవలం180 ఎకరాలకు మాత్రమే నష్టపరి హారం చెల్లిం చారని, మిగతా 1020 ఎకరాలకు ఏడేళ్లు గడు స్తున్నా నష్టపరిహారం చెల్లించక పోవడాన్ని సిపిఎం పార్టీ తప్పు పట్టింది. భూ నిర్వాసిత రైతుల తో కలిసి బుధవారం పిప్పల్ కోటి రిజర్వాయర్ లో కోల్పో యిన భూములను సిపిఎం జి ల్లా కార్యదర్శి దర్శనాల మల్లే ష్, సీనియర్ నాయకులు బం డిదత్త్రాత్రి తో పాటు నాయకు ల బృందం పరిశీలించింది.
ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ ,పిప్పల్ కోటి రి జర్వాయర్ నిర్మాణం పేరుతో 2018 సం"రంలో 1200 ఎక రాల సాగు భూములను సేక రించారని, అందులో కేవలం 180 ఎకరాలకు మాత్రమే నష్ట పరిహారం చెల్లించి చేతులు దులుపుకున్నారని, మిగిలిన రైతులకు నష్టపరిహారం ఎకరా కు 8 లక్షలు నిర్ణయించిన ప్ప టికీ ఇప్పటి వరకు నయా పై సా చెల్లించలేదని అన్నారు. . గత పాలకులతో పాటు ఏడాదిన్నర పూర్తి చేసుకున్న ప్రస్తుత పాల కుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కని పిస్తుందని ఎద్దేవా చేశారు. వెం టనే రైతులకు నష్టపరిహారం రె ట్టింపు చేసి చెల్లించాలని, రిజ ర్వాయర్ పనులు పూర్తి చేయా లనీ డిమాండ్ చేశారు .ఈ కా ర్యక్రమంలో పార్టీ సీనియర్ నా యకులు బండి దత్త్రాత్రి ,జిల్లా కమిటీ సభ్యులు ఆర్. మంజు ల, సీఐటీయూ నాయకులు అగ్గిమల్ల స్వామి ,పండుగ పొ చ్చన్న మహిళా నాయకులు అరఫా బేగం, గంగాసాగర్, గ్రా మ కార్యదర్శి ధొని పెల్లి స్వా మి, రైతులు నసీరుద్దీన్, పెంట న్న తదితరులు ఉన్నారు.

# ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలి :జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సోన్, ఆగస్టు 20,(ప్రజా జ్యోతి )

మండల కేంద్రంలో బుధవారం రోజున సోన్ డి.సి.యం.యస్ రైతు సేవ కేంద్రం ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.యూరియా, డి ఏ పి ఎరువులు, విత్తనాలు సరిపడా స్టాక్ లో ఉన్నాయని రైతులకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని, ప్రతి షాప్ లో ఎరువుల రేటు ఛార్ట్ తప్పనిసరిగా ఉంచాలని, ఎరువుల సరఫరా లోపాలు లేకుండా చూడాలని వ్యవసాయశాఖ, రెవిన్యూ



డిపాట్మెంట్, పోలీస్ అధికారులను ఆదేశించారు .రైతులకు సరైన విధానంలోవ్యవసాయం సాగించేలా అవగాహనా కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ జానకి షర్మిల, రాజేష్ మీనా, ఆర్ డి ఓ రత్న కళ్యాణి, వ్యవసాయ అధికారి అంజి రెడ్డి, తహసీల్దార్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.




# పంటకు బీమా ఉంటేనే రైతులకు ధీమా

## "పరామర్శలు కాదు రైతులకు భరోసా కల్పించాలి

## ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి)

రైతులు సాగు చేసే పంటలకు బీమా ఉంటేనే రైతులు ధీమా గా వ్యవసాయం చేసే అవకా శం ఉంటుందని ఎమ్మెల్యే పా యల్ శంకర్ అన్నారు. ఇలాం టి విపత్కర సమయాల్లో పాల కుల పరామర్శ కాకుండా మా నవతా దృక్పథంతో రైతులకు భరోసా కల్పించాలని ఆయన వెల్లడించారు. ఆదిలాబాద్ ని యోజకవర్గంలో ఇటీవల కురి సిన భారీ వర్షాలతో గత మూ డు, నాలుగు రోజులుగా కురి సిన భారీ వర్షాలకు నీట ముని గిన పంట పొలాలను విస్తృతం గా పరిశీలించిన ఆయన అనం తరం బుధవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు 10,00 0 ఇస్తే ఎలాంటి లాభం లేదని మిగతా విత్తనాలను సబ్సిడీ లో అందించాలని



సూచించా రు. అదేవిధంగా కోతకు గురైన భూములను చదును చేసుకు నేందుకు ఎన్ఆర్ఈజీఎస్ ను అనుసంధానం చేయాలని పే ర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అ మలు చేస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభు త్వం అమలు చేసి ఉంటే రా ష్ట్ర ప్రభుత్వం పై భారం పడ కుండా ఉండేదని, రైతులకు సైతం ఇలాంటి ఇబ్బందులు తప్పేవని అన్నారు. ఇప్పటికే రైతులు 70 నుండి 80 శాతం వరకు పెట్టుబడులు పెట్టారని, సర్వం కోల్పోయిన రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఇ లాంటి ప్రకృతి విపత్తుల సమ యంలో శాశ్వత పరిష్కారానికై చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ మీడియా సమావేశంలో బి జెపి నాయకులు బ్రహ్మానంద్, జోగు రవి, లాలా మున్నా, ఆకుల ప్రవీణ్, దినేష్ మాటోలి యా, సంతోష్, రాకేష్, దయా కర్, శ్రీనివాస్ తదితరులు పా ల్గొన్నారు.




# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బోథ్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)

బోథ్ మండలంలోని దన్నురూ బి గ్రామంలో బుధవారం సి హెచ్ సి వైద్య బృందం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఇందులో భాగంగాఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం,మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్ హెచ్పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వర్షాకాలం వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. చుట్టు పక్కల పరిసరాలలో వర్షపు నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని తెలిపారు. డ్రై డే ప్రతి మంగళ, శుక్రవారాలు పాటించాలి అని గ్రామస్తులకు చెప్పారు ఈ కార్యక్రమంలో లో హెచ్ఎస్ కవిత , సి హెచ్ ఓ సాయిప్రియ, ఏఎన్ఎం సవిత,ఆశాకర్యకర్తలు సుజాత, కృష్ణవేణి, కళావతి తదితరులు పాల్గొన్నారు



# పంటలను పరిశీలించిన ఉద్యానవన అధికారులు




**లక్ష్మణ చాంద, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

మండలంలోని బోరిగాం గ్రామానికి చెందిన దుబ్బాక చిన్న నర్సయ్య అనే రైతు తను వ్యవసాయ భూమిలో వేసిన పంటలను బుధవారం రోజున మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఉద్యానవన అధికారి మౌనిక, ఏఈఓ మౌనిక కలిసి రైతు వ్యవసాయ భూమిని పరిశీలించారు. రైతు వ్యవసాయ భూమిలో ఒక్క ఎకరం మూడు గుంటలలో పసుపు, మొక్కజొన్న పంటలను వేయగా ఇటీవల పంటలో అడవి పందులు పడడం వలన రైతుకు ఏడు గుంటల వరకు పంట నష్టమైందని అన్నారు. ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులకు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కడెం లో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి



**కడెం,ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

మండలంలోని మాసాయిపేట్ గ్రామంలో మాజీ ప్రధాని, భారత రత్న,స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని ఘణంగా జరుపు కున్నారు. ఈ సందర్బంగా కడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి లు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా ఐటి, విద్య, టెలికామ్, రక్షణ, వాణిజ్య, వి మానాయన, సంస్కరణలు ప్రవేశ పెట్టి దేశ అభివృద్ధి కోసం అనేక సేవలు అందించిన గొప్ప మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లోఎస్సీ సెల్ జిల్లా నాయకులు తరి శంకర్, మండల నాయకులు మహమ్మద్ సలీం, అబ్దుల్ రహీమ్, మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న, రాజేశ్వర్, భూమేష్, రాజేశ్వర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# సుంగాపూర్ రోడ్డు కు తక్షణ మే మరమ్మతులు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 20, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం సుంగాపూర్ వెళ్ళే మార్గంలో ఉన్న చెరువు భారీ వర్షాలకు గండి పడడంతో రో డ్డు తీవ్రంగా దెబ్బతిన్న సంద ర్భంగా ఈ పరిస్థితిని పరిశీలిం చేందుకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ణి ఖుష్బు గుప్తా పరిశీ లించా రు.ఈ పరిశీలన సందర్భంగా కలెక్టర్ సంబంధిత ఇంజినీరిం గ్ శాఖ అధికారులను వెంటనే చర్యలు తీసుకుని రోడ్ మర మ్మ తులు చేపట్టాలని ఆదేశిం చారు. రహదారి పునరుద్ధరణ పనులను అత్యవసరంగా చేప ట్టి, స్థానికుల రాకపోకలకు ఇ బ్బందులు కలగకుండా చూడా లని ఆయన సూచించారు.

# సుంగాపూర్ గ్రామస్తులకు ఇక శాశ్వత పరిష్కారం

## సమస్యలు వెనువెంటనే అధి కారులు దృష్టికి తేవాలి

## సుంగాపూర్ లో నీటి ట్యాంకు ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా,

## అటవీ శాఖ అధికారి బాజీ రావ్ పాటిల్

**ఆదిలాబాద్ బ్యూరో ఆగష్టు 20, (ప్రజా జ్యోతి)**

మారుమూల మండలం అయి న సుంగునూరు గ్రామంలో ప్ర జలు



ఎదుర్కొంటున్న సమస్య కు శాశ్వత పరిష్కారం చూపిన ట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా అ న్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యలను ఎప్పటికప్పుడు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసు కువచ్చి పరిష్కారానికి కృషి చే సుకోవాలని హితులు పలికా రు. బుధవారం జిల్లా అధికారు లు నార్నూరు మండలంలోని సుంగాపూరు గ్రామాన్ని సంద ర్శించారు. ఈ సందర్భంగా గ్రా మస్తులు వారికి సంప్రదాయ పద్ధతిలో, మేళతాళాలతో ఘ ణంగా



స్వాగతం పలికారు. వీరి రాక సందర్భంగా సుంగ పూర్ గ్రామంలో ఒక పండుగ వాతావరణం నెలకొంది.గత కొన్నేళ్లుగా నీటి ఎద్దడి స మ స్యకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపారు. సుంగా పూర్ గ్రామం లక్క సాగు కార్య క్రమంలో భాగంగా పాల్గొంది.ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామంలోని 30 కుటుంబాలకు లబ్ధి చేకూరింది. గ్రామ పరిధిలో 500 మోదుగ చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామస్థుల ఆర్థిక స్థితి మెరుగుపడనుంది. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్ర మానికి గ్రామస్థుల స్పందన శ్లా ఘనీయమైనది. పర్యావరణ పరిరక్షణతో పాటు జీవనోపాధి కి తోడ్పడే ఈ విధమైన కార్యక్ర మాలను భవిష్యత్తులో మరిం త విస్తరించాలనే ఆకాంక్ష గ్రా మస్థుల్లో కనిపిస్తోంది.నార్నూర్ మండలంలోని సుంగాపూర్ లో తాగునీటి సమస్య పరిష్కారం అయినందున గ్రామస్తులు ఆ నందం గ్రామాల్లో పండుగా వా తావరణం నెలకొంది. సుంగా పూర్ లో గత కొన్నేళు ్లగా గ్రామ స్తులు నీటి ఎద్దడి సమస్యతో బాధపడుతున్న సందర్భంగా శాశ్వత పరిష్కారం కొరకు బా వి నుండి పైపులు వేసి గ్రామం లో రెండు నీటి ట్యాంకులను ఏర్పాటు చేశారు .ఈ కార్యక్ర మాన్ని బుదవారం జిల్లా కలెక్ట ర్, ఐటిడిఏ పిఓ ప్రారంభించా రు .ఈ సమస్య పరిష్కారానికి కలెక్టరేట్, ఐటిడిఎ నిధులు మంజూరు చేసింది, అటవీ శా ఖ అధికారి సహయ సహకారా లు తో ఫాస్టెస్ట్ పర్మిషన్ రావ డం, గ్రామస్తులు సహకారం , సమిష్టి సమన్వయం తో ఈ సమస్యను పరిష్కరించుకు న్నామని తెలిపారు.ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా మాట్లాడు తూ నీటి సమస్యను పరిష్క రించేందుకు అందరూ సహకా రం అందించారని కృతజ్ఞతలు తెలిపారు.తల్లిదండ్రులను కో ల్పోయిన చిన్నారికి ఐటిడిఏ తరపున పాల డబ్బాలు , తది తర అందించడం జరుగు తుం దనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో సబ్ కలెక్టర్ యువరాజ్, దు ర్గపటేల్, సంబధిత అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణ సహాయ చర్యలజాబితాను సిద్ధం చేయండి

**బోథ్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక పాలన అధికారి వాజీద్ ఆలీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపద్యంలో అన్ని గ్రామాలలో పారిశుద్ధ చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయ భవనాలు ప్రభుత్వ పాఠశాల భవనాలపై సౌర విద్యుత్ పలకలను ఏర్పాటు చేయుటకు అనువైన భవనాలను గుర్తింపు పూర్తి చేయాలని కోరారు.అనంతరం బోథ్ లోని సాయి నగర్ కాలనీ సందర్శించి ఇటీవల కురిసిన వర్షాల కు నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించారు. తదనంతరం తక్షణ సహాయ చర్యలకై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపీ ఓ, ఏపీవో, ఈవో పాల్గొన్నారు.



# దేగామ గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సి ఈ ఓ

**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 20**

బజార్హత్నూర్ మండలంలోని దేగామ గ్రామాన్ని జడ్పి సీఈవో జితేందర్ సందర్శించి. భారీ వర్షాల వల్ల ఇండ్లలో నీరు చేరిన అణగారిన వర్గాల ప్రజల స్థితిగతులను బుధవారం పరిశీలించారు. ప్రభుత్వానికి రీ సర్వే కోసం నివేదిక పంపుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది డ్యూటీ తహసిల్దార్ హీరాలాల్. ఎంపీడీవో శ్రీనివాస్. ఆర్ ఐ నూర్ సింగ్. ఆదివాసి ఫర్దాన్ సమాజ్ జిల్లా అధ్యక్షులు ఊయికే సుదర్శన్ మాజీ జెడ్పిటిసి మునేశ్వర్ నారాయణ తొ పలువురు నాయకులు ముంపు భాధితూలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



# గిరిజనులకు అగ్రి ఇన్ పుట్స్ పంపిణీ



**కడెం,ఆగస్టు 20(ప్రజా జ్యోతి):**

మండలం లోని మారుమూల మిద్దెచింత, ఇస్లాంపూర్ గిరిజ నులకు ఆర్పీజీ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో గురువారం 1,50, 000 విలువ గల అగ్రికల్చర్ ఇన్ పుట్స్ ను ఉచితంగా పం పిణీ చేసినట్లు ఆసంస్థ ప్రతినిధి రవికుమార్ తెలిపారు. 150 మంది రైతులకు నిమ్ అయిల్, ట్రాప్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్ లు కూడా అందజేశారు. ఇందులో అర్పీజీసంస్థ సిబ్బంది అనిల్, రంజిత్, వెంకటేష్, జై సాగర్, ఇస్లాంపూర్ మాజీ సర్పంచ్ కనక పద్మ, జైతు, మాణిక్ రావు, తదితరులున్నారు.

# మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**బోథ్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండల కేంద్రంలో పి ఆర్ టి యు మండల శాఖ ఆధ్వర్యంలో మహాధర్నా పోస్టర్ ను ఎంఈఓ మహమూద్ హుస్సేన్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్టియు మండల అధ్యక్షుడు ఆర్ టి వి ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటిని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని ఉద్దేశంతో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించబోయే ధర్నాలో పాల్గొన్నట్లు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేస్తామని హామీ ఇచ్చిన అది నేటికీ నెరవేర్చలేదని విమర్శించారు. ముఖ్యంగా ప్రతి ఒక ఉపాధ్యాయుడు సిపిఎస్ కు వ్యతిరేకంగా ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో తరలివచ్చి ధర్నా విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం ఆలోచించి సిపిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి సంగు స్వామి, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా బిజెపి చీఫ్ ను కలిసిన మంచిర్యాల జిల్లా బిజెపి సీనియర్ నాయకులు తులా మధుసూదన్ రావు

మంచిర్యాల, 20, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎం రామచంద్ర రావును బుధవారం మంచిర్యాలజిల్లా బిజెపి సీనియర్ నాయకులు తులా మధుసూదన్ రావు హైదరాబాదు లోని మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిశారు .కలిసి తెలంగాణా బిజెపి చీఫ్ శాలువతో సత్కరించారు . ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లాలో పార్టీ పరిస్థితులపై రాష్ట్ర అధ్యక్షులు ఆరా తీయడం జరిగింది. జిల్లాలో ఉన్న సమస్యలు, జిల్లాలో ప్రభుత్వ పాలన



కొరవడిన తీరుతో పాటు పలు భూ సమస్యలు, అధికారుల అవినీతి పై వారికి వివరించినట్లు తులా మధుసూదన్ రావు తెలిపారు . దీనిపై రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు స్పందిస్తూ రాష్ట్ర పార్టీ జిల్లాలో జరుగుతున్న అక్రమాలపై అధికారుల పనితీరుపై ఖచ్చితంగా మంచిర్యాల జిల్లా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని హామీ ఇచ్చారని తులా మధుసూదన్ రావు అన్నారు .

# కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి ని కలిసిన ఎంపీ

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి)**

గోడం నగేష్ అదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు బుధవారం కేంద్ర భారీ పరిశ్రమల శాఖా మంత్రి కుమార స్వామిని మ ర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ గురించి మం త్రితో చర్చించారు. సిసిఐ పున రుద్దరణ కు చర్యలు తీసుకో వాలని కోరారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు.



ఉప రాష్ట్రపతి అభ్యర్థిని... ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్య లు గోడం నగేష్ బుధవారం ఢిల్లీ లో ఎన్ డి ఏ ఉప రాష్ట్ర పతి అభ్యర్థి సి.పి రాధా కృష్ణ ని కలిశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ కు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలి పారు.

# రాజీవ్ గాంధీ సాంకేతిక సంస్కరణల సృష్టికర్త

**బోథ్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

భారతదేశంలో ఆధునిక శాస్త్ర సాంకేతిక సంస్కరణలకు బీజం వేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని ఏఐసిసి రాష్ట్ర విచార విభాగ కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ బుధవారం పేర్కొన్నారు.

సౌమ్యుడు, భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 జయంతి సందర్భంగా సోనాల మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు తుల అరుణ్ మాట్లాడుతూ భారతదేశా శాస్త్ర సాంకేతిక రంగాన్ని అభివృద్ధి చేసి, కంప్యూటరి కరణను పరిచయం చేసి భారతదేశాన్ని ముందుండి నడిపిన వ్యక్తి



రాజీవ్ గాంధీ అని ఆయన సేవలను కొనియాడారు. అదేవిధంగా విద్యారంగంలో పెను మార్పుగా 1986లో జాతీయ విద్యా విధానంతో భారతదేశ విద్య ఎంతో అభివృద్ధి చెందిందని ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసి దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల పోతన్న, భత్తుల రమేష్ , చెట్లపల్లి అనిల్ పోశెట్టి, భోజన్న, , జ్ఞానేశ్వర్, రాందాస్, అమృత రావు, ఆసిరే పోతన్న, చెట్ల పెల్లి సుధీర్, మాధవరావు పటేల్ తదితరులు పాల్గొన్నారు

# తల్లి జ్ఞాపకార్థం సామాజిక సేవ-బోథ్ ఎస్సై శ్రీ సాయి..

**బోథ్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

తల్లి వర్ధంతి రోజు సామాజిక సేవలో భాగంగా బోథ్ పట్టణ కేంద్రం లోని ప్రాథమిక పాఠశాల లోని 165 విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా బోథ్ ఎస్సై శ్రీ సాయి హాజరయ్యారు అనంతరం బోథ్ ఎస్సై శ్రీ సాయి మాట్లాడుతూ తల్లి పేరు మీద మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసి సేవలు చేయడం చాలా గొప్ప విషయమని అలాగే మాసం అనిల్ కుమార్ తన తల్లి మాసం లక్ష్మి 16 వ వర్ధంతి పురస్కరించుకొని పట్టణ కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో 165 విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం గొప్ప విషయం అని ఇలా ప్రభుత్వ పాఠశాల కి ప్రోత్సాహం ఇస్తూ విద్యార్థుల చదువు కి అభివృద్ధి కి బాటలు వేయడం గొప్పదని తెలిపారు అలాగే విద్యార్థులు కష్టపడి నవోదయ,ఆదర్శ,గురుకుల లో సీటు సాధించాలి అని తెలిపారు అంతేకాకుండా ఇంకా విద్యార్థుల చదువు కి ఏమి అవసరం ఉన్న తెలపాలి అని ప్రతి ఒక్కరు దృఢంగా చదివి జీవితం లో ఉన్నత స్థానం లో ఉండాల అని కోరారు అనంతరం మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ మాట్లాడుతూ మా అమ్మ మాసం లక్ష్మీ చనిపోయి 16 సం,,అయింది అని ప్రతి సంవత్సరం అమ్మ పేరు మీద



సామాజిక సేవ చేయడం జరుగుతుంది అని ఈ సం,, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రోత్సాహం ఇద్దాం అని వారి చదువులకు బాసట గా ఉందాం అని ఉద్దేశం తో 165 విద్యార్థులకు బుక్స్ మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది అని అలాగే మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ తరుపున ఈ పాఠశాల లో 5 వ తరగతి చదివే విద్యార్థులు కి నవోదయ,ఆదర్శ,గురుకుల సీటు సంపాదిస్తే విద్యార్థికి 1000 రూపాయలు అందిస్తాం అని తెలిపారు

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వా తావరణంలో జరుపు కోవాలి..ఇచ్చోడ సి ఐ బండారి రాజు

**ఇచ్చోడ, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి)**

గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపు కోవా లని, ఎలాంటి అగాయిత్యాల కు పాల్పడ వద్దని, కుట్రలు చే సి అగాయిత్యాలకు ప్రేరేపించి నా కఠినంగా వ్యవహ రించను న్నట్లు ఇచ్చోడ సిఐ బండారి రాజు అన్నారు. ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ ఆదేశాల మేరకు ఇచ్చోడ సీఐ బి రాజు ఆధ్వర్యంలో స్థా నిక రాయల్ ప్యాలెస్ ఇచ్చోడ లో గణేష్ మండలి నిర్వాహకు లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గణేష్ ఉత్సవాలు ఘనం గా క్రమశిక్షణ తో ఎలా నిర్వ హించాలని సిఐ సూచించారు. ఎవరైనా కొత్తవారు వివాదా స్పదంగా, అనుమాన స్పదంగా కనిపిస్తే వెంటనే తమకు సమా చారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఎస్సై వి పురుషోత్తం, కె రవీందర్, పోలీస్ సిబ్బంది భూమేష్, న ర్సింగ్, కిషోర్, విష్ణు, వివిధ గ్రా మాల గణేష్ మండలి నిర్వా హకులు పాల్గొన్నారు.



# గోదావరి నది తీరానికి ఎవరు వెళ్లకుండా బందోబస్తు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 20( ప్రజా జ్యోతి):**

గత వారం రోజుల నుండి జిల్లాలో జరుగుతున్న వర్షాల కారణంగా జిల్లాలోని వాగులు, గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలోకి ఎవరు వెళ్లకుండా బందోబస్తు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, మండల తహసిల్దార్ రఫతుల్లా, సి. ఐ. ప్రమోద్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నది తీరాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, అత్యవసర సేవలకు నిమిత్తం 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు, రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మండల తహసిల్దార్, సి.ఐ., ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్ లతో కలిసి మాత శిశు ఆసుపత్రిలో వార్డులు, మందుల నిల్వలు, ఐసియు, పిల్లల వార్డు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి లోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించి అశుభ్రంగా చేసే వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, పాత మంచిర్యాలలో నిర్మితమవుతున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసే విధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దోమకాటు నివారణకు చర్యలు నిర్వహించాలి

**మంచిర్యాల రూరల్ ఆగస్టు 20(ప్రజాజ్యోతి )**




ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా నేడు నివారణ చర్యలు కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా దోమ కాటుతో జరిగే నష్టాన్ని గ్రహించడానికి 1897 వ సంవత్సరంలో ఆగస్టు 20వ తేదీన సర్ రోనాల్డ్ రాస్, హైదరాబాద్ నగరంలో ఆడానా ఫ్లీజ్ దోమ ద్వారా మలేరియా సోకుతుందని గుర్తించారు. కీటక జనిత వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతుంది కనుక జ్వరాలతో బాధపడుతూ ఉన్న వారందరికీ ఉపశమనం కలిగించడానికి దోమలు మనుషులను కుట్టకుండా మలేరియా డెంగ్యూ లాంటి వ్యాధులు సోకాకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. నేడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఫీవర్ వార్డులో జ్వరాలతో బాధపడుతున్న రోగులతో పాటుగా, ల్యాబ్ టెక్నీషియన్లు ఆరోగ్య సిబ్బందికి ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా దోమ కాటు వలన వచ్చే వ్యాధులు వాటి నివారణ పైన అవగాహన కార్యక్రమం జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ నిర్వహించారు. వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులైన దోమలు కుట్టడం వలన వచ్చే వ్యాధులు మలేరియా డెంగ్యూ,చికెన్ గునియా,ఆస్కారం ఉన్నందువల్ల ప్రజలందరూ నివారణకు చర్యలు ఇంటి పరిసరాలలో దోమలు గుడ్లు పెట్టకుండా నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలందరూ వారంలో రెండు రోజుల పాటు డ్రైడే కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి చుట్టుపక్కల వారిని భాగస్వామ్యం చేస్తూ వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని విధంగా ముందుకు వెళ్లాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో డా. శివ ప్రతాప్, సంతోష్ కుమార్ మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా,సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ను పెంచాలి

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు

## భారత కమ్యూనిస్ట్ పార్టీ(సిపిఐ)ప్రధాన కార్యదర్శి డి.రాజాకు వినతిపత్రం



**మంచిర్యాల, 20, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

కోల్ ఇండియా, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ను పెంచాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ(సిపిఐ)ప్రధాన కార్యదర్శి డి.రాజా కు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు బుధవారం ఆయనను కలసి వినతి పత్రం ఇచ్చారు . గాజుల రామారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో జరుగుతున్న సిపిఐ నాలుగవ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు హాజరు అయిన సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ను సింగరేణి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ నాయకులూ కలిశారు . కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల కు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 ప్రకారం కనీస పెన్షన్ ఒక వెయ్యి చెల్లిస్తున్నారని, పెన్షన్ పథకం ప్రవేశపెట్టి 27 సంవత్సరాలు గడిచిన కరువు భత్యం తో కూడిన పెన్షన్ చెల్లించక పోవడం బాధాకరమని , కావున భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 చట్టాన్ని సవరించి బొగ్గు పెన్షనర్ల కు గౌరవప్రదమైన జీవితం కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఉప ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, ఉప ప్రధాన కార్య దర్శి కె.సారయ్య,కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, సమర్పించారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు

**తాండూర్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

తాండూర్ మండల కేంద్రంలోని ఐబీలోబుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. , మాజీ జడ్పీటీసీ బాణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మాసాడి తిరుపతి నాయకులు వెంకటస్వామి, విష్ణు కళ్యాణ్, శ్రీధర్, పాపయ్య, తిరుపతి గట్టయ్య, పవన్, బాబా, రాజం చాంద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల ఆరోగ్య సంక్షేమం కోసం బిఎంఎస్ కృషి .. యాదగిరి సత్తయ్య

**జైపూర్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కార్మికుల ఆరోగ్య సంక్షేమం కోసం బిఎంఎస్ ముందుండి కృషి చేస్తోందని, దీర్ఘకాలిక పోరాటం ఫలితంగా జైపూర్ పవర్ ప్లాంట్ వద్ద ఈ ఎస్ ఐ డిస్పెన్సరీ/హాస్పిటల్ ఆమోదం లభించిందని బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ ప్రధాన కార్యదర్శి దుస్స భాస్కర్ లు తెలిపారు. ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెన్న కేశవుల చిరంజీవి ని భూమి కేటాయింపుపై మెమోరాండం అందజేసిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు,బిఎంఎస్ చేసిన విజ్ఞప్తి పై యాజమాన్యం సానుకూలంగా స్పందించి, త్వరితగతిన భూమి కేటాయింపు చర్యలు చేపడతామని హామీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఈ మేరకు అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ,ఈ విజయానికి కారణం బిఎంఎస్ బోర్డు సభ్యుల కృషి. భవిష్యత్‌లో కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం కోసం మరింత బలమైన పోరాటం కొనసాగిస్తాం అని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్, నాయకులు వెంకటేశ్వర్లు, కిషన్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కోసం ఢిల్లీలో కాంగ్రెస్ పోరాటం

**బీజేపీ టీఆర్ఎస్ ఒక్కటే**

**రిక్కుల శ్రీనివాస్ రెడ్డి**



**జైపూర్, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి)**

రైతుల కోసం నిజంగా పోరాడింది కాంగ్రెస్ ఎంపీలేనని, కానీ బీజేపీ%-%టీఆర్ఎస్ నేతలు మాత్రం రైతుల సమస్యలపై నోరుమెదపలేదని జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఫయాజ్ ధ్వజమెత్తారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలే ఇప్పుడు రైతులకు అన్యాయం జరుగుతుందని ఆరోపణలు చేయడం విడ్డురం. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని చెప్పడం అవివేకం అని మండిపడ్డారు. కాంగ్రెస్ రైతుల కోసం యూరియా కేటాయింపులో కీలక పాత్ర పోషించింది కాంగ్రెస్ అని నేతలు గుర్తు చేశారు. మాటలు కాదు చర్యలు ముఖ్యం రైతులకు ఎరువులు తెప్పించేది కాంగ్రెస్‌నే. బీజేపీ%-%టీఆర్ఎస్ చేతగానితనం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అని రిక్కుల శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు మంత్రి వెంకటస్వామి నేతృత్వంలో అభివృద్ధి చెన్నూరు నియోజకవర్గ కార్మిక శాఖ మంత్రి గడ్డం వెంకటస్వామి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శీలం వెంకటేశం, ఆసంపల్లి శ్రీకాంత్, గద్దల అనిల్ కుమార్, సుమన్, షారుక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పనికి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రతిరోజు తప్పనిసరిగా పారిశుద్ధ పనులు చేపట్టాలి పంచాయతీ రాజ్ జిల్లా అధికారి వెంకటేశ్వర్ రావు.

తాండూర్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)
గ్రామాలలో వర్షాకాలం ప్రతిరోజు తప్పనిసరిగా పారిశుద్ధ పనులు చేపట్టాలి చేపట్టాలని మంచిర్యాల జిల్లా పంచాయతీ రాజ్ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు ,మండల పరిధిలోని రేచిని, గోపాల్ నగర్, తాండూర్ గ్రామ పంచాయతీలను బుధవారం డిపిఓ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. భారీ వర్షాల వలన గ్రామాల్లో క్లోరినేషన్ పనులు చేపట్టాలని, మురికి కాలువలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. నల్లాల ద్వారా పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని, పలు అంగన్వాడి కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న వార్డుల స్థాయి ఓటర్ మ్యాపింగ్ పక్రియ, గ్రామ పంచాయతీ అవార్డ్స్ డేటాను పరిశీలించారు. డిపిఓ వెంట తాండూర్ ఎంపీ ఓ అనిల్ కుమార్, కార్యదర్శులు శ్రీనివాస్, లక్ష్మణ్, దివాకర్, ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఉన్నారు.,,



# భారీ వర్షానికి తగిన కల్వర్టు గిరిజనులకు తప్పని వర్షాకాలం తిప్పలు

## తెగిన కల్వర్టు పరిశీలించిన సింగరేణి అధికారులు..

**తాండూర్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**



తాండూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లచ్చుగూడెం వద్ద కల్వర్టు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగింది. దీంతో లచ్చుగూడెంకు చెందిన గిరిజనులు, విద్యార్థులు వాగులోంచి రాకపోకలకు సాగిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ గ్రామానికి ద్విచక్ర వాహనం వెళ్లలేని పరిస్థితి ఉండటంతో గ్రామానికి విత్తనాలు ఎరువుల బస్తాలు నిత్యావసర సరుకులను తీసుకెళ్లేందుకు గిరిజనులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలు ఆటోలపై వస్తువులను వాగు వద్దకు తీసుకొచ్చి గిరిజనులు కలిసి అవతలి వైపు దాటించి ఎడ్లబండిలలో గ్రామానికి తీసుకెళ్తున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, ఐఎన్టియూసి ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్ రెడ్డిని కలిసి తెగిన కల్వర్టు వలన గిరిజనులు పడుతున్న కష్టాలను వివరించారు. జిఎం విజయభాస్కర్ రెడ్డి సానుకూలంగా స్పందించి గోలేటి ఏరియా వర్క్ షాప్ ఏజీఎం కృష్ణమూర్తి, ఎస్ఈ నరేష్, బీపీఏ ఓసీపీ-2 మేనేజర్ మహేష్లను బుధవారం క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. జిఎం ఆదేశాలతో సింగరేణి అధికారులు తెగిన కల్వర్టు, భీమన్న వాగు లో లెవెల్ వంతెనను పరిశీలించారు. లచ్చుగూడెం వద్ద తెగిన కల్వర్టు వద్ద త్వరలో ఇనుప బ్రిడ్జి నిర్మాణం చేస్తామని, భీమన్న వాగులో పేరుకుపోయిన పూడికమట్టిని తొలగించే పనుల ప్రతిపాదనలను సిద్ధం చేసి త్వరలోనే పనులు చేపడతామని ఏజీఎం కృష్ణమూర్తి పేర్కొన్నారు. సింగరేణి అధికారుల వెంట సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సూరం దామోదర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జగదీశ్, గిరిజన నాయకులు పర్బత్ రావు, మాణిక్ రావు భగవంత్ రావు, గంగు పటేల్, గంగు, శంకర్, అమృత్ రావు, పర్బత్ రావు, తిరుపతి రాజం, సుంగు తదితరులు ఉన్నారు.

# సేవ్ సింగరేణి పేరుతో గోలేటి నుంచి సత్తుపల్లి వరకు "సింగరేణి జాత"

**తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కార్యవర్గ సమావేశము లో పాల్గొన్న మంచిర్యాల జిల్లా కోల్ బెల్ట్ ఏరియాలోని మాజీ ఎమ్మెల్యేలు , సంఘం నాయకులు**

**పలు తీర్మానాలకు టిబిజికకేస్ సమావేశం లో ఆమోద ముద్ర**

**మంచిర్యాల, 20, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో బుధవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కార్యవర్గ సమావేశంలో మంచిర్యాల



జిల్లాకు చెందినా మాజీ ఎమ్మెల్యేలు , సంఘం నాయకులు పాల్గొన్నారు . ఆ వివరాలను తెలిపారు. ఈ కేంద్ర కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు .తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవ అధ్యక్షులుగా ఈ సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నుకోవడం జరిగిందన్నారు. సేవ్ సింగరేణి పేరుతో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి గోలేటి నుచి ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లి వరకు "సింగరేణి జాత" ను నిర్వహించడానికి నిర్ణయం తీసుకుని తీర్మానం చేశారు . అదేవిధంగా నూతన బొగ్గుగనుల కేటాయింపు, సింగరేణి కార్మికులకు ఐటి మినహాయింపు కోసం ఢిల్లీ పర్యటన, సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన 40 వేల కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ తో పోరాట కార్యాచరణ, సింగరేణి లాభాల వాటా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పోరాట కార్యక్రమం, యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు ప్రమోషన్లు ఇవ్వాలని,బదిలీ వర్కర్ కార్మికులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ పోరాట కార్యక్రమం చేపట్టాలని తీర్మానం .ఇంకా ఆర్థిక అంశాలపై చర్చ-నిర్ణయాలు , సంఘం నిర్మాణ పటిష్టతపై చర్చ-నిర్ణయాలు, ఇతర తక్షణ అంశాలపై చర్చ-నిర్ణయాలు , గత మెడికల్ బోర్డు లో జరిగిన అన్యాయం గురించి చర్చించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమం లో కోల్ బెల్ట్ ఏరియాలోని మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు,దుర్గయ్య తోపాటు సంఘం అధ్యక్షులు మిర్యాల రాజ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా నుంచి ఉపాధ్యక్షులు బండి రమేష్ , మాజీ ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్ , కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, కేంద్ర కార్యవర్గ సభ్యులు ఎండిలాల, గడ్డం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు...



# మంచిర్యాలలో ఎమ్మెల్సీ, తీన్మార్ మల్లన్న పర్యటన

### అమరవీరుల స్తూపం వద్ద వారికి నివాళు అర్పించిన తీన్మార్ మల్లన్న

### మల్లన్నకు ఘన స్వాగతం పలికిన బిసి ఓబిసి సంఘాల నాయకులు





**మంచిర్యాల, 20, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాలలో ఎమేల్సి , తీన్మార్ మల్లన్న బుధవారం పర్యటీంచారు . మంచిర్యాల పట్టణం లోని లయన్స్ క్లబ్, 100 ఫీట్స్ రోడ్ హాలులో జిల్లా బిసి సంఘాలు ఏర్పాటు చేసిన బీసీల నాయకత్వంలో " బహుజన రాజ్యాధికారం కోసం పోరాడుదాం " అనే కార్యక్రమానికి అయన ముఖ్య అథితి గా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా లక్షి టాకీసు బై పాసు రోడ్డులో గల అమరవీరుల స్తూపం వద్ద తీన్మార్ మల్లన్న తో పాటు ఇతర బిసి నాయకులు అమరవీరులకు జోహార్లు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లన్నకు బిసి ఓబిసి సంఘాల నాయకులు బీసీ జేఏసీ నాయకులు ఒడ్డేపల్లి మనోహర్, మహేష్ వర్మ ల ఆద్వర్యం లో హారతులు, పూలతో ఘన స్వాగతం పలికారు .ఆయనకు జై కొడుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు . మల్లన్న తో పాటు బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుధాగాని హరిశంకర్ గౌడ్ , బీసీ జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సంగం సూర్యారావు, వట్టే జానయ్య యాదవ్, బీసీ ఉద్యమకారుడు హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ లు కూడా రావడం జరిగింది.మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘం నాయకులు బీసీ ప్రజలు, మహిళలు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . బీసీ ల రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని బీసీ ల నాయకత్వం లో ఎస్సి, ఎస్టి , ముస్లిం మైనారిటీ లను కలుపుకొని బహుజన రాజ్యాధి కారం సాధించుకోవడం కోసం అందరం కలిసి కట్టుగా పోరాటం చేయాలని ఈ సమా జంలో 90 శాతం మనం యున్నాము కనుక మన ఓటు మనమే వేసుకోవాలని నాయకులు అన్నారు .

# ఖమన గ్రామంలో ఉన్న లెవెల్ బ్రిడ్జిని అఖిల గాండ్ల కుల గ్రామ అధ్యక్షులు



**వాంకిడి,ఆగస్టు 20(ప్రజాజ్యోతి )**

లోబడే పేంటు బిజెపి మండల అధ్యక్షుడు చీదర్ల నరేశ్ మాట్లాడుతు మండల కేంద్రంలోని ప్రధాన గ్రామ పంచాయతీ అయిన కమన గ్రామంలో వర్షం పడితే లో లెవెల్ బ్రిడ్జి పై నుండి వాటర్ వెళ్లి పలుమార్లు రాకపోకలు నిలిచిపోయాయి, నాలుగు రోజుల క్రితం భారీ వర్షాల కారణంగా లో లెవెల్ బ్రిడ్జి పక్కన రోడ్డు పూర్తిగా కొట్టుకుపోవడం జరిగింది. ఈ సమాచారాన్ని గ్రామాధికారి గారికి మరియు మండల అధికారికి చెప్పిన గత 4 రోజుల నుండి పట్టించుకోవడం లేదు. కావున లోబడే పెంటు గారి సొంత డబ్బులతో లో లెవెల్ బ్రిడ్జి పక్కన రహదారిని నిర్మించారు. కావున గ్రామస్తులు అందరూ లోబడే పెంటు కి ధన్యవాదాలు చెప్పడం జరిగింది. కొంతకాలం కిందట కొత్తగా బ్రిడ్జి శాంక్షన్ అయినప్పటికీ నిర్మించడం లేదు, కాబట్టి ఈ విషయం పత్రిక విలేకరులకు, ఎలక్ట్రానిక్ మీడియాకు ఒక చిన్న విన్నపం ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు..

**మందమర్రి , ఆగస్టు 20(ప్రజాజ్యోతి):**

పట్టణంలోని మార్కెట్ ఏరియాలో అనారోగ్యంతో మృతి చెందిన జగన్నాథ్ రాఠీ మృతదేహం వద్ద బుధవారం మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు నివాళులు అర్పించారు. జగన్నాథ్ కుమారులైనా సంతోష్ రాఠీ, బ్రిజ్ గోపాల్ రాఠీ, రాజు రాఠీలకు ఓదెలు తన



సంతాపం వ్యక్తం చేశారు. అరవై ఏళ్ల క్రితం మందమర్రికి వచ్చి స్థిరపడిన జగన్నాథ్ కుటుంబంతో ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అనుబంధం ఉందని అన్నారు. అందరితో కలివిడిగా ఉండే జగన్నాథ్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారని అన్నారు.

# వర్షపు నీటితో ఇబ్బందులు పడుతున్న మంచిర్యాల వాసులు

**మంచిర్యాల, 20, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**





భారీ వర్షాల కారణంగా నిల్వ ఉన్న నీటితో మంచిర్యాల పట్టణ వాసులు ఇబ్బందులు పడుతున్నారు . గత వారం రోజులకు పైగా మంచిర్యాల పట్టణంలో కురిసిన భారీ వర్షాలతో తిలక్ నగర్, హైటెక్ సిటీ, హమాలివాడ ఎన్టీఆర్ నగర్, సంగమేశ్వర కాలనీ తదితర ప్రాంతాల్లో నిలిచినా నీరు చెరువు, కుంటలుగా లుగా కనిపిస్తున్నాయి. భారీ వర్షాల వర్షాల కారణంగా నీరంతా కాలనీ వాసుల ఇళ్లలోకి చేరాయి. ఇంట్లో ఉన్న సామానులు కూడా కరాబు అయ్యాయి. ప్రస్తుతం వర్షం నిలిచిపోవడంతో ఇప్పు డిప్పుడే కాలనీ వాసులు, ప్రజలు తేరుకుంటున్నారు. అక్కడ నీరు నిలిచిన ఆ ప్రాంతాలలో ఇప్పటికీ కాలనీవాసులు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు. నిల్వఉన్న నీటితో దోమలు, ఇతర కీటకాలు పెరుగుతున్న దృష్ట్యా రోగాల బారిన పడాల్సి వస్తుందని , త్వరగా ఆ నీరు వెళ్లిపోవడానికి దారి చూపి తమను ఆదుకోవాలని ,తమ సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు జిల్లా కలెక్టర్ ను, సంబంధిత అధికారులను కోరారు. అలాగే నిలిచిన నీరు ఇంకిపోయిన చోట పేరుకుపోయిన బురద లో కూడా నడవడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే గత వారం రోజుల నుంచి పడుతున్న భారీ వర్షాలు ప్రజలకు చుక్కలు చూపించాయి. మరోసారి ఇలాంటి భారీ వర్షాలు కురిసినట్లయితే తట్టుకోలేమని కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి సమస్యలను పరిస్కారించాలని కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచేది బీజేపీ పార్టీయే

### రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర నాయకులు

**మంచిర్యాల, 20, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచేది బీజేపీ పార్టీయే అని రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర నాయకులు ధీమా వ్యక్తం చేశారు . స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి మంచిర్యాల బీజేపీ జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షులు,సీనియర్ నాయకులతో సమావేశా న్ని నిర్వహించారు .ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని, రైతుల కోసం యూరియా సబ్సిడీ, కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా రైతులకు సహకారం అందిస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కార్యకర్తలు ఇప్పటి నుంచే బూత్ స్థాయిలో పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొయ్యల ఎమాజీ, అరుముల్ల పోషం, దుర్గం అశోక్, పట్టి వెంకట కృష్ణ, బియ్యాల సతీష్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, పులగం తిరుపతి, రమణ రావు మరియు తదితరులు పాల్గొన్నారు



# త్వరలో బీసీల కోసం బీసీ రాజ్యాధికార పార్టీ



## ప్రకటన చేసిన బీసీ నాయకుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

## మంచిర్యాలలో

## బీసీ రాజ్యాధికార సభ

## అధిక సంఖ్యలో హాజరు అయిన బిసి,ఎస్సి ,ఎస్టి మైనార్టీలు లు

**మంచిర్యాల, 20, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

త్వరలో బీసీల కోసం బీసీ రాజ్యాధికార పార్టీ అని బీసీ నాయకుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రకటించారు .మంచిర్యాలలో బుధవారం జరిగిన బీసీ రాజ్యాధికార సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీసీ



నాయకుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన ప్రకటన చేశారు . కాంగ్రెస్ బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండు రెడ్డి, వెలమ పార్టీలని, బీసీలకు ఈ రెండు పార్టీలు ఎన్నడు న్యాయం చేయవని , అందుకోసమే త్వరలో బీసీల నాయకత్వం లో "బీసీల పార్టీ" ఏర్పాటు చేయబోతున్నామని మంచిర్యాలలో వందల మంది బీసీల సమక్షంలో స్పష్టం చేశారు . అయన మాట్లాడుతూ, బీసీల హక్కుల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని, ఇప్పటికైనా మెజార్టీ బీసీ ప్రజలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలను కలుపుకొని పోయి రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారిని స్థాపిస్తామని శపథం చేశారు .. అదేవిధంగా మంచిర్యాలలో గుప్పెడు మంది లేని రెడ్డి వెలమలు ఇక్కడ రాజకీయాలు చేస్తున్నారని, ఇక మీదట వాళ్ళ రాజకీయాలను కొనసాగించబోమన్నారు . రానున్న రోజుల్లో మంచిర్యాల నియోజక వర్గంలో బీసీ బిడ్డను గెలిపించుకుంటామన్నారు. ఈ సభకు ఆటంకాన్ని కొనసాగించి నా కూడా వందలాది మంది బీసీలు సమావేశానికి తరలి రావడం సంతోషదాయ కమన్నారు .రానున్న రోజులన్నీ బీసీల రోజులని అందుకోసం బీసీలందరూ ఏకతాటి పైకి వచ్చి గ్రామ, గ్రామాన బీసీల జెండాను ఎగరవేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. ప్రతి బీసీ బిడ్డ రానున్న ఎన్నికలలో బీసీలకే ఓట్లు వేద్దామని పిలుపునిచ్చారు . ఈ రాష్ట్రంలో 42 శాతం స్థానిక ఎన్నికలలో సీట్లు ఇస్తామని అన్ని రాజకీయ పార్టీలు చెప్పడం విడ్డూరంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ కుల జనగణలలో అగ్రకులాలు 15 శాతం ఉన్నాయని చెప్పడం జరిగిందని, దాని ప్రకారం స్థానిక సంస్థ ఎన్నికలలో 15 శాతం మీ టికెట్లు మీరు తీసుకొని పక్కకు జరగాలని మల్లన్న డిమాండ్ చేశాడు. అదే విధంగా అగ్రవర్ణాల్లో పేదల పేరిట 10 శాతం ఉద్యోగ, ఉపాధి రంగాలలో అగ్ర కులాలు దోపిడీ చేస్తున్న బీసీ రాజ్యాధికారంలో తొలగిస్తామని. అగ్రకులాలో ఉన్న నాలుగు శాతం పేదలకి ఈడబ్లుఎస్ కేటాయిస్తా మని. అదేవిధంగా మహిళా రిజర్వేషన్లలో మా బీసీల వాటాను కూడా తేల్చాలని లేకుంటే ఈ పార్టీలకు మహిళలతో నీ బుద్ధి చెప్పిస్తామన్నారు . రానున్న బీసీ రాజ్యం లో మన బీసీ, ఎస్సీ ,ఎస్టీ వర్గాలు అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను సభలో గజమాలతో సన్మానించారు .ఈ సభలో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుధ గాని హరిశంకర్ గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ కోఆర్డినేటర్ వట్టే జానయ యాదవ్, శంకర్ గౌడ్, నరసయ్య యాదవ్ బీసీ పొలిటికల్ జేఏసీ మంచిర్యాల జిల్లా ఇన్చార్జి మహేష్ వర్మ, మంచిర్యాల జిల్లా బీసీ జెసి అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్, జేఏసీ నాయకులు, బీసీ నాయకులు మంచిర్యాల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్, యాదబోయిన రాజన్న యాదవ్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ , సింగరేణి బీసీ వెల్ఫేర్ అసోసి యేషన్ నాయకులు బద్రి బుచ్చన్న, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిలకని సుదర్శన్, బీసీ సీనియర్ నాయకులు రాజేశం గౌడ్, కర్నే శ్రీధర్ వెంకటేష్ మధు, బీసీ యువజన నాయకులు ఎండి లతీఫ్, కలువల శ్రీను, బాబు యాదవ్, తీన్మార్ మల్లన్న టీం నాయకులు దీపక్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**వాంకిడి,ఆగస్టు 20( ప్రజా జ్యోతి)**

వాంకిడి మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత దివంగత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశ యువ ప్రధానమంత్రిగా ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశారన్నారు సమాచారం సాంకేతిక రంగంలో నూతన మార్పులు తీసుకువచ్చి విద్యార్థులు యువతకు కొత్త అవకాశాలు అందించారన్నారు ఆయన కలలే నేటి డిజిటల్ భారతానికి బలమైన పునాదిగా మారాయన్నారు గ్రామీణ ప్రాంత అభివృద్ధికి పేదల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారుఈ కార్యక్రమంలోలివాంకిడి పట్టణ అధ్యక్షులు మండొకర్ అనిల్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు జాబోరే గణేష్ ,మాజీ సింగిల్ విండో చైర్మన్ మండొకర్ దదాజి ,మాజీ ఉప సర్పంచ్ సెల్వట్ కార్ పెంటు, జాడే సోమ, ఉ ప్రే ధర్మ ,ధర్మాజీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసిన ఎంపీడీవో కోట ప్రసాద్



**కాగజ్ నగర్ రూరల్: (ప్రజాజ్యోతి) ఆగస్టు 20**

కాగజ్ నగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఈరోజు ఎంపీడీవో కోట ప్రసాద్ గారు ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పనుల జాతర కార్యక్రమంలో చేపట్టవలసిన పనులను గుర్తించి, అభివృద్ధి దశలో ఉన్న పనులను పూర్తి చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా, వనమహోత్సవం భాగంగా టార్గెట్ ప్రకారం మొక్కలు నాటడం పూర్తి చేయాలని ఆయన సూచించారు. అన్ని రికార్డులను పద్ధతిగా నిర్వహించాలని ఎంపీడీవో కోట ప్రసాద్ గారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏపీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## లో లెవెల్ బ్రిడ్జి మరమ్మతులకు లోబడే పెంటు సొంత నిధులు

**వాంకిడి,ఆగస్టు 20( ప్రజా జ్యోతి )**

వాంకిడి మండలంలోని కమన గ్రామంలో లెవెల్ బ్రిడ్జిపై వర్షపు నీరు ప్రవహించి రాకపోకలు నిలిచిపోయాయి. నాలుగు రోజుల క్రితం భారీ వర్షాలకు బ్రిడ్జి పక్కన రోడ్డు కొట్టుకుపోయింది. అధికారులకు సమాచారం అందించినా పట్టించు కోకపోవడంతో, గ్రామ ప్రజల సౌకర్యార్థం లోబడే పెంటు తన సొంత నిధులతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఆయన సేవలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



# ఏరియాలో సమీక్ష సమావేశాలు..



మందమర్రి , ఆగస్టు 20(ప్రజాజ్యోతి):

మందమర్రి ఏరియాలోని కేకే 5 గనితో పాటుగా ఏరియా వర్క్ షాప్ లో బుధవారం వివిధ విభాగాల సింగరేణి అధికారులు సమీక్ష సమావేశాలు నిర్వహించారు. కమిటీ చైర్మన్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఆర్.విజయ ప్రసాద్, ఆర్.వి.ఎస్.కే ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, కె.కిరణ్ కుమార్ అధ్యక్షతన ఈ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి అండ్ ఎం.డీ ఎన్.బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్టు మెంటల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను, ఉపరితల గనిలు, భూగర్భ గనులలో యంత్రాల వినియోగం సంస్థ అధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక వ్యవహారాల పై చర్చించారు. కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, కంపెనీ ఎదుర్కుంటున్న పోటీ, లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనుల పై అధికారులు వివరించారు. సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారి రాంబాబు, యూనియన్ నేత కే. శ్రీనివాస్, రాంప్రసాద్, గని అధికారి శంభునాథ్ పాండే, రమేష్, రవళి, ధూప్ సింగ్, సదానందం, శంకర్ మూర్తి, శశిధర్ తదితరులు పాల్గొన్నారు..

# గణేష్ మండపాల నిర్వాహకులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలి..

మందమర్రి, ఆగస్టు 20(ప్రజాజ్యోతి ):

సర్కిల్ పరిధిలోని గణపతి మండపాల నిర్వాహకులు తమ వివరాలను ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని బుధవారం పట్టణ సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు. గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న మండపాల వద్ద నిర్వాహకుల వివరాలను మండపాల వద్ద అవసరమైన నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. శాంతియుతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా పెద్ద శబ్దాలతో మైక్ సెట్ లు పెట్టడం వంటివి చేయరాదని అన్నారు. మండపాలు వద్ద ప్రమాదాల నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.



# ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు లేక .. కొత్తపల్లి ప్రజలకు తప్పని త్రాగునీటి కష్టాలు. . .



తాండూర్ ఆగస్టు 20, (ప్రజా జ్యోతి)

తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని ప్రజలు తాగునీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు.కొత్తపల్లి గ్రామంలో తాగునీటిని సరఫరా చేసే బోర్వెల్ మోటార్ కు ఎస్టీ కాలనీలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ నుంచి విద్యుత్ కనెక్షన్ గతంలో తీసుకున్నారు.గత ఐదు రోజుల నుంచి ట్రాన్ఫార్మర్ పూర్తిగా కాలిపోయి పనిచేయకపోవడంతో గ్రామపంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన నల్లా నీళ్లు రాకపోవడంతో,విద్యుత్ అధికారులకు గ్రామస్థులు సమాచారం ఇచ్చారు. విద్యుత్ అధికారులు వచ్చి ట్రాన్స్ఫార్మర్‌ను పరిశీలించి మరమ్మతుకు గురైందని మరొకటి ఏర్పాటు చేస్తామని చెప్పి వెళ్లిపోయారు.ఐదు రోజులుగా కాలనీవాసులు తాగునీటి కోసం పడరానిపాట్లు పడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన ట్యాంకర్ ద్వారా ఇంటింటికి నీళ్లు సరఫరా చేసినప్పటికీ పశువుల దాహార్తిని కూడా తీర్చలేకపోవడంతో పాటు కనీస అవసరాలకు కూడా నీరు లేక అవస్థలు పడుతున్నామని కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే నూతన ట్రాన్స్ఫార్మర్ బిగించి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చేయాలని మహిళలు కోరుతున్నారు.

# నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు రావాలని హెూమ పూజ

కాగజ్‌నగర్ రూరల్: (ప్రజాజ్యోతి) ఆగస్టు 20

కొమురం భీమ్ జిల్లా నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ మండలంలోని శివ మల్లన్న దేవస్థానంలో నటరాజ స్వామి హెూమం, శివమల్లన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డొంగ్రి సంతోష్ మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారులందరికీ ఉద్యోగావకాశాలు లభించాలి, కళాకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి అని ఆకాంక్షించారు. అలాగే కళాకారులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేడి కార్తీక్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, సమ్మక్క, పవన్, మహరుషి, వినోద్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# పాత నేరస్థుల బైండోవర్



బెల్లంపల్లి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)

బెల్లంపల్లి 2 పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కొంత మాంధి పాత నేరస్థులను తహసిల్దార్ కృష్ణ ముందు హజరుపరిచినట్లు ఎస్.ఐ కిరణ్ తేలిపారు .గత సంవత్సరం వినాయక నిమజ్జనం సంధర్బంగా గొడవలకు కారణమైన కేసులైన వారిని పోలీస్ స్టేషన్ పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు వారు తేలిపారు .మరోసారి గోడవ లు జరగకుండా తహశీల్ధార్ కృష్ణ యెదుట బైండోవర్ చేసినట్లు ఎస్.ఐ తేలిపారు .గణేష్ నిమజ్జనం ని శాంతియుతంగా నిర్వహించాలని వారు సుచించారు.

# అంబులెన్స్ లో మహిళ డెలివరీ



వాంకిడి, ఆగస్టు 20( ప్రజా జ్యోతి )

వాంకిడి మండలం కిరిడీ గ్రామానికి చెందిన గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లకు సమాచారం అందించారు. గర్భిణిని వాంకిడి మండల కేంద్రంలోని పిహెచ్‌సికి ప్రవహిస్తుండగా మార్గమధ్యంలో తేజపూర్ సమీపంలోని గర్భిణీకి పురిటినొప్పులు ఎక్కువ కావడంతో 108 ఈఎంటి సంతోష్ డెలివరీ చేశారు. ఆడ పిల్లలకు జన్మనిచ్చిన వసంతకు ఇది మూడో కాన్పు. తల్లి బిడ్డలను మండల ఆసుపత్రిని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుంది. అంబులెన్స్ లో డెలివరీ చేయడంతో కుటుంబ సభ్యులు ఈఎంటి సంతోష్, పైలట్ భీంరావ్ ను అభినందించారు.

# మనుమడి నామకరణ మహెూత్సవంలో ప్రెస్‌క్లబ్ నేతలు

కాగజ్‌నగర్ రూరల్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 20

కాగజ్‌నగర్ రిజిస్టర్డ్ ప్రెస్ క్లబ్ సలహాదారుడు గంగారాం (%ఎ=జ%), జిల్లా కమిటీ మెంబర్ మనుమడి నామకరణ మహెూత్సవంలో ప్రెస్ క్లబ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రతన్ కుమార్, గౌరవ అధ్యక్షులు వడ్నాల వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఈర్ల సతీష్, సభ్యులు సిద్ధార్థ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. శుభాకాంక్షలు తెలియజేసి ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో, విద్యాభివృద్ధిలో,



సుభిక్షంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం అధ్యక్షుడు రతన్ కుమార్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అనేది కేవలం వృత్తి పరమైన వేదిక మాత్రమే కాదు, కుటుంబాల సంతోషకర సందర్భాల్లో కూడా అందరం కలసి ఉండటమే మా ఐక్యతకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, స్నేహితులు, బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై ఆనందాన్ని పంచుకున్నారు.

# సింగరేణి చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం

ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్

మంచిర్యాల, 20, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):




సింగరేణి చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం అని, కర్ణాటకలోని దేవదుర్గ్ ప్రాంతంలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ సాధించిన సింగరేణి సంస్థకు ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు . బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ , కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి కేవలం అత్యధిక ఉత్పత్తి, సరఫరా రికార్డులు నెలకొల్పడమే కాకుండా, ఒడిశాలోని నైని బ్లాక్, రాజస్థాన్‌లోని సోలార్ థర్మల్ ప్లాంట్ వంటి కీలక ప్రాజెక్టులను విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లిందన్నారు . ఇప్పుడు దేవదుర్గ్‌లో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ సాధించడం సింగరేణి విజయగాథలో మరో మైలురాయిగా నిలిచిందన్నారు . ఈ విజయాల వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వం, ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ల దూరదృష్టి, సంకల్పబలం ఉన్నాయని ప్రత్యేకంగా గుర్తించాలన్నారు . వారి మార్గదర్శకత్వం సింగరేణి సంస్థను భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళుందనే నమ్మకం ఉంది. ఈ సందర్భంగా సింగరేణి ఎండీ ఎన్. బలరాం నాయక్ కు, సింగరేణి కుటుంబానికి, కార్మికలోకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు .

# డీజే లకు అనుమతి లేదు



రామకృష్ణాపూర్, ఆగస్టు 20(ప్రజాజ్యోతి):

వినాయక చవితి ఉత్సవాలు ముగిసేంత వరకు డీజే లకు అనుమతి లేదని పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వినాయకుని ప్రతిష్టాపన నుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు భక్తులందరూ ఆధ్యాత్మిక భావన, భక్తిశ్రద్ధలతో, స్నేహభావంతో ఉత్సవాలు నిర్వహించుకొవాలని పట్టణ ప్రజలకు ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. అనంతరం పట్టణంలో డీజే నిర్వాహకులకు పోలీస్ స్టేషన్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో, వినాయక నిమజ్జన శోభయాత్ర సమయంలో డీజేలకు అనుమతి లేదని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని పట్టణ ఎస్సై హెచ్చరించారు.

## దీక్షలో ఉన్న ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి. డా.సీతారాం

కాగజ్‌నగర్ రూరల్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 20

కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో జీ.ఓ.నెం 49 రద్దు చేయాలని మూడవ రోజు సత్యాగ్రహ దీక్షను కొనసాగిస్తున్న సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు గారిని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్ఓ) డా. సీతారాం ప్రత్యేకంగా పరీక్షించారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని నిశితంగా పరిశీలించిన డీఎంహెచ్ఓ డా. సీతారాం గారు రక్తపోటు, శరీర ఉష్ణోగ్రత తదితర వివరాలు నమోదు చేశారు. నిరాహార దీక్ష కారణంగా శరీరంలో తలెత్తే మార్పులను సమగ్రంగా పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు డా. సాయి వివేక్, డా. శ్రావణ్ కూడా ఎమ్మెల్యే గారిని పరీక్షించారు. ఎమ్మెల్యే గారి ఆరోగ్యాన్ని జిల్లా వైద్య విభాగం తరచుగా పర్యవేక్షిస్తోంది. అవసరమైతే తక్షణ చికిత్సా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నాం అని డీఎంహెచ్ఓ డా. సీతారాం స్పష్టం చేశారు.

# వాంకిడిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించి భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలాగతి సుచిత్

వాంకిడి,ఆగస్టు 20( ప్రజా జ్యోతి )

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి మీ పార్టీ మీకు సంస్కారం నేర్పించలేదు కావచ్చు కానీ మా భారతీయ జనతా పార్టీ మాకు సంస్కారం నేర్పించింది ఎవరితో ఇలా మాట్లాడాలోమీకు దమ్ముంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి వాంకిడి మండలానికి ఎన్ని నిధులు వచ్చినాయో కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులు వచ్చినయో రేపు 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయం కాడికి చర్చకు రండి మీకు దమ్ముంటేఅని మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇచ్చే ఇల్లుని కాంగ్రెస్ నాయకులు జనాలను మోసం చేస్తూ ఇందిరమ్మ ఇల్లు అని చెప్పుకొని తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చుకుంటూ పేద ప్రజల కు అన్యాయం చేస్తున్నారు నిన్న చేతగాక పోలీసులను అడ్డంపెట్టించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు అరెస్ట్ చేసి పిచ్చి కారు కూతల కోస్తున్నారు ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారానిన్న మీరు మాట్లాడుతూ ఉచిత రేషన్ బియ్యం ఇస్తున్నామని ఇచ్చింది మేమే అని చెప్తున్నారు రేషన్ బియ్యం కి 40 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది ఇది తెలుసుకొని మాట్లాడండి కాంగ్రెస్ నాయకుల్లారాఅదేవిధంగా మీరు ఇచ్చేది



ఏమీ లేదు ఎలక్షన్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ తెలంగాణలో ఉన్న పడుచులకు మహాలక్ష్మి పథకం కింద ప్రతినెల 2500 రూపాయలు ఇస్తానని చెప్పి ఎక్కువట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదాపింఛన్ ని 2000 నుంచి 4000 పెంచుతా అని చెప్పి జనాల్ని మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాదాఅదేవిధంగా యువ వికాస్ పేరుతో విద్యార్థుల ఐదు లక్షల రూపాయల లోన్ ఇస్తా అని నిరుద్యోగులను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నిస్తున్నకళ్యాణ లక్ష్మికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తా అన్న హామీ ఏడికి పోయింది కాంగ్రెస్ నాయకుల్లారాఅదేవిధంగా రాజీవ్ యువ వికాస్ పథకం కింద నిరుద్యోగులకు లోన్ ఇస్తానని చెప్పి ఇప్పటివరకు మన జిల్లాలో 29,000 మంది నిరుద్యోగులు అప్లై చేసుకుంటే ఒకరికి ఇచ్చిన పాపాన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా మీరే మాకు నీతి వాక్యాలు చెబుతున్నారాఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వాంకిడి మండల అధ్యక్షుడు నరేష్ సింగల్ విండో డైరెక్టర్ గొల్ల మాజీ ఎంపీటీసీ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సండే సోమేశ్వర్ బిజెపి జిల్లా నాయకులు వనపర్తి సదాశివ్ బిజెపి మండల ఉపాధ్యక్షులు ఏకబిల్వం నరేందర్ బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి దుర్గం అక్షయ్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి సోయం సంజు బీజేవైఎం వాంకిడి మండల అధ్యక్షులు మండోకర్ వికాస్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు దుర్గం వానేష్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు నాయకులు గణేష్ గురు కార్తీక్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి వినతి పత్రం అందజేసిన కొమురం భీం జిల్లా ఆర్టీఏ మెంబర్ లా వుడ్డే రమేష్

రెబ్బెన ఆగస్టు 20 -08-2025( ప్రజా జ్యోతి న్యూస్ )

రెబ్బెన మండలానికి సంబంధించిన ప్రజా సమస్యలు పరిష్కరించాలని మండలానికి సంబంధించిన పలు అంశాలపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు కి కొమరం భీం ఆర్టీఏ మెంబర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు లావుడ్యా రమేష్ వినతి పత్రం అందజేశారు రెబ్బెన గ్రామం ఎన్టీఆర్ కాలనీ రైస్ మిల్ వెనకాల కల్వర్టు మరియు సైడ్ డ్రెయిన్ నిర్మాణము, కొండపల్లి బిటి రోడ్డు కొరకు, నంబాల వాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణము, రెబ్బనలో పశు వైద్యశాల భవనము, రెబ్బెన రైల్వే గేట్ నుండి గంగాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర టెంపుల్ వరకు రెండో వరుసలు రహదారి నిర్మాణం కొరకు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కు వినతి పత్రం అందజేశారు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గం దేవాజీ, కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సంగెం ప్రకాష్ రావు, గోలేటి అధ్యక్షులు లా వుడ్యా అల్లాస్, సెంట్రల్ నేత నల్లగొండ సదాశివ్, సోనాలే సంతోష్ బాబు పాల్గొన్నారు







# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

రామకృష్ణాపూర్, ఆగస్టు 20(ప్రజాజ్యోతి):

రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతిని స్థానిక రాజీవ్ చౌక్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి మహనీయుడి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు మాట్లాడుతూ భారతదేశ%శీ% ఆధునీకరణ వైపుగా మళ్ళించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని,ఆయన హయాంలో ఐటీ సెక్టార్, యువతకు ఓటు హక్కును 21 సంవత్సరం నుండి 18 సంవత్సరాలకు మర్చి ప్రజాస్వామ్యం లో భాగం చేసారని, టెలీకామ్, విద్య, వ్యవసాయ రంగాలలో విప్లవత్మక మార్పులకు రాజీవ్ గాంధీ ఆధ్యుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు.టిపిసిసి సభ్యులు రఘునాథ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ విద్యారంగంలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకువచ్చారని, ఎమ్మెల్యేలు ఎంపీలు ఒక పార్టీ నుండి మరో పార్టీలోకి చేరకుండా ప్రజస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో పార్టీ ఫిరాయింపుల చట్టం తీసుకువచ్చారని దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన మహా నాయకుడు అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, రైతులకు పేదవారికి అండగా ఉంటుంటే కక్షపూరితంగా బిజెపి కేంద్రం రైతులకు ఇవ్వాల్సిన రాష్ట్రానికి రావలసిన వాటా ఎనిమిది లక్షల టన్నుల యూరియా బదులు నాలుగు లక్షల మాత్రమే పంపిణీ చేసి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని దుయ్యాబట్టారు. గత రెండు వారాల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు క్యాతనపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ యంత్రాంగము అలెర్టా ఉండి మునిసిపల్ సిబ్బందితో మున్సిపాలిటీలో ఉన్న కాల్వర్టులు, కాలువలు, నీటినిల్వ ప్రదేశాలు, ముంపు ప్రాంతాలకు తక్షణ రక్షణ చర్యలను చేపట్టినట్లుగా ఈ సందర్భంగా గుర్తు చేసారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రెండవ వార్డ్ బింగి లత కు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ జంగం కళ, గాండ్ల సమ్మయ్య, శ్యామ్ గౌడ్, పుల్లూరి కళ్యాణ్, గోపు రాజం, బత్తుల వేణు, బుడిగే శ్రీను, బొద్దుల ప్రేంసాగర్, కట్ల రమేష్, నేరెళ్ల చంద్రయ్య, జోగులా వెంకటేశ్వర్లు, బోనగిరి రవీందర్, ములుపోజు భాస్కర్, బత్తుల శ్రీనివాస్, రామకృష్ణ, రామ్ సాయి, పందిరి లింగయ్య, బింగి రమేష్, మల్లేష్, కనుకుంట్ల కనకయ్య, మహిళ నాయకురాలు శారద, కమల, లత తదితరులు పాల్గొన్నారు.

